TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU




ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 28 బుధవారం 9 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు



హైదరాబాద్, (అక్టోబర్ 8) : ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్

2లో

## హర్యానాలో బీజేపీ 'హ్యాట్రిక్'

న్యూఢిల్లీ (అక్టోబర్ 8) : రెండు సార్లు వరుసగా అధికారంలో ఉండటంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కమలం పార్టీపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చనే 'ఎగ్జి పోల్స్' అంచనాలు తలకిందులు చేస్తూ భారతీయ జనతా పార్టీ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. 48 సీట్లు గెలుచుకుని వరుసగా 'హ్యాట్రిక్' విజయంతో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన




46 సీట్ల మెజారిటీ మార్క్‌ను సునాయాసంగా దాటడంతో బీజేపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. హర్యానాలో ఒక పార్టీ వరుసగా మూడుసార్లు అధికారంలోకి రావడం కూడా ఇదే

2లో

## ఫలితాల ప్రకటనలో ఇసి తీరు అనుమానం

### విమర్శలు గుప్పించిన జైరామ్ రమేశ్



న్యూఢిల్లీ, (అక్టోబర్ 8) :హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఓవైపు జరుగుతుండగా ట్రెండ్స్‌ను ఈసీఐ వెబ్‌సైట్ తప్పుదారి పట్టిస్తోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు చేశారు. అప్‌డేటెట్ ట్రెండ్స్‌ను చాలా నెమ్మదిగా అప్‌లోడ్ చేస్తోందని విమర్శించారు. పాతబడిన, తప్పుదారి పట్టించే సమాచారాన్ని షేర్ చేయాలని అధికార యంత్రాం గంపై బీజేపీ ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోందా? అని ప్రశ్నించారు. ఈసీకి మెమొరాండం సమర్పిస్తాం. ఫిర్యాదు చేస్తాం. మా ప్రశ్నలకు ఈసీ సమాధానం ఇస్తుందనే అనుకుంటున్నాం. 10-11 రౌండ్ల ఫలితాలు ఇప్పటికే బయటకు వచ్చాయి. కానీ 4-5 రౌండ్లనే ఈసీ వెబ్‌సైట్ అప్‌లోడ్ చేసింది. ఇది అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చే ఎత్తుగడే అని జైరామ్ రమేష్ అన్నారు. అయితే అధైర్యపడాల్సిన పనిలేదని, ఆట పూర్తయినట్టు కాదని అన్నా రు. ప్రజాతీర్పు కాంగ్రెస్‌కు అనుకూలం

2లో

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష


- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, (అక్టోబర్ 8) : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు



మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా

2లో



## టీటీడీ కళ్యాణ మండపాలపై చంద్రబాబుకు ఎంపీ కలిశెట్టి వినతులు

న్యూఢిల్లీ, (అక్టోబర్ 8) : "టీటీడీ కళ్యాణ మండపాలను ధార్మిక కేంద్రాలుగా మార్చండి. దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాలకు పాలకమండళ్ళు ఏర్పాటు చేయండి. అమరావతి రాజధానిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటుగా ఎంపీలకు కూడా

2లో

## నాంపల్లి కోర్టులో నాగార్జున వాంఙ్మూలం

### మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి



హైదరాబాద్, (అక్టోబర్ 8) : తన కుటుంబంతో పాటు, కుమారుడునాగచైతన్య -సమంతవిడాకుల వ్యవహారంపై

2లో

## అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

### రెండు రాష్ట్రాల్లోనూ భంగపాటు



న్యూఢిల్లీ, (అక్టోబర్ 8):హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్లలెక్కింపు ఉత్కంఠ భరితం గా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగాజమ్మూ కశ్మీర్‌లో ఇండియాకూటమి హవా కొనసాగి స్తోంది. అయితే రెండురాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీపార్టీకి అసెంబ్లీ ఎన్నికల

2లో



## క్రోసూరులో యువకుడు హల్‌చల్

పల్నాడు (అక్టోబర్ 8) : క్రోసూరులో ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. బురఖా ధరించి ప్రభుత్వ ఆస్పత్రిలోకి ప్రవేశించడం స్థానికంగా కలకలం రేపింది. బురఖా ధరించిన ఓ అగంతకుడు క్రోసూరు పీహెచ్ సీ వద్దకు వచ్చాడు. అక్కడ్నుంచి మెల్లిగా లోపలికి ప్రవేశించిమీటింగ్ హాల్ లోకి వెళ్లే ప్రయత్నం చేశాడు. అయితే అక్కడే ఉన్న స్థానికులు,

2లో

## మూసీ సుందరీకరణపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- అబద్దాలు చెప్పడం మాని నిజాలు చెప్పండి
- చర్చకు వస్తారా అంటూ భట్టికి జగదీశ్ రెడ్డి సవాల్

హైదరాబాద్, (అక్టోబర్ 8) : మూసీ సుందరీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రిది ఒక మాట అయితే.. మంత్రివర్గానిది మరో మాటగా ఉందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీని ఏం చేయదలుచుకున్నారో ఇప్పటి వరకు చెప్పలేదు. లక్షా 50 వేల కోట్లు సీఎం రేవంత్



రెడ్డి స్వయంగా ప్రకటించారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎవడు చెప్పాడు అంటుండు. ఎవడు చెప్పాలో వాడే చెప్పిండు.. రేవంత్ రెడ్డి చెప్పింది కూడా మంత్రులు మీకు తెల్వట్లేదు. చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..అని ప్రశ్నించారు. గూగుల్ మ్యాప్స్ మొదలైనప్పటి నుంచిచెరువుల పరిస్థితి ఏమిటో చూద్దాం.

2లో

# సంపాదకీయం

## వికసిత భారతానికి ఉన్నత విద్యా బాట

సమాజంలో మార్పులు ఐదు దశాబ్దాల క్రితం కంటే మరింత శీఘ్రగతిన చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత వినూత్న నాల్గవ పారిశ్రామిక విప్లవం మరింత క్రియాశీలవైనది, విజ్ఞాన కేంద్రితమైనదిబీ అనేక విద్యా విభాగాల పరిశోధనా ఫలితాలు నైపుణ్యాలపై పెద్ద ఎత్తున ఆధారపడిన నిర్విరామమైన విప్లవమది. అది అధునాతన సాంకేతిక పురోగతిని సాధిస్తోంది. ఆ అభివృద్ధి నుంచి లబ్ధి పొందలేని పక్షంలో ప్రపంచంలో మనం బాగా వెనుకబడిపోతాం. అలా జరగకుండా ఉండాలంటే విద్యా వ్యవస్థలో మౌలిక మార్పులు రావాల్సి ఉన్నది. దురదృష్టవశాత్తు సమాజాభ్యుదయానికి అవసరమైన వాటికి అనుగుణంగా మన విద్యా విధానంలో తగినంత మార్పులేదు. మార్పు ప్రాముఖ్యత ఉపాధ్యాయులకు తెలుసు. అయితే విద్యా విధానాలలో మౌలిక మార్పులు వచ్చేందుకు వారు మార్గదర్శకత్వం వహించడం లేదు. పైగా మార్పును ప్రతిఘటించడం ఒక హక్కుగా ఉన్నది! మార్పుల పట్ల వ్యతిరేకత వర్తమాన తరం ఉపా ధ్యాయులకు లబ్ధిని చేకూర్చవచ్చు గానీ అభ్యాసకులకు మేలు చేయదుగాక చేయదు. అంతర్జాతీయ స్థాయిలో మనం దీటుగా పోటీపడాలంటే విద్యా పాలన వ్యవహారాల నిర్వహణలో పెను మార్పులు రావాల్సి ఉన్నది. అందుకు అనుగుణమైన పరివర్తనను సాధించగలమా? ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో రిజిస్ట్రార్, రెక్టార్, ప్రో వైస్ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ మొదలైన ఉన్నతస్థాయి ఉద్యోగాలకు అధ్యాపకులు, ఆచార్యులు ఆరాటపడుతున్నారు. వారు తమ పదవీ కాలంలో మౌలిక మార్పులు సాధించేందుకు వ్యవస్థ వారిని అనుతించడం లేదు. ప్రగతిశీల విద్యా పరిపాలకులకు సహకరించవలసిన వారు సహకరించడం లేదు. ఈ కారణంగా తమ ఉద్యోగ కాలంలో నిశ్చింతగా ఉండిపోతున్నారు. ఎటువంటి సమస్యలు కొనితెచ్చుకునేందుకు విద్యాపాలన బాధ్యతల్లో ఉన్న ఉపాధ్యాయులు ఎంత మాత్రం సుముఖత చూపడం లేదు. ప్రతిష్ఠాత్మక ఐఐఎస్‌సి, ఐఐటీలు, ఐఐఎమ్‌లు, ఎన్ఐటిలు మొదలైనవి బోధన – అభ్యాసం ప్రక్రియలు, పద్ధతులలో క్రమబద్ధమైన మార్పులను అనుమతిస్తున్నాయి. తత్ఫలితంగానే అవి జాతీయ ప్రాధాన్యమున్న ఉన్నత విద్యా సంస్థలుగా వర్ధిల్లుతున్నాయి. ఉపాధ్యాయ–విద్యాపాలకులు తమ తమ బాధ్యతలకు న్యాయం చేయదలుచుకుంటే ఆ ఆదర్శప్రాయ పద్ధతుల గురించి ఆలోచించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో అగ్రగామిగా ఉండాలని భారత్ ఆకాంక్షిస్తోంది. అత్యాధునిక సాంకేతికతల స్రష్టలైన ఆపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ మొదలైన కంపెనీల వార్షిక ఆదాయం మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)తో ఇంచుమించు సరిసమానంగా ఉంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే 48 కోట్ల దేశ యువ జనాభా ప్రతిభాపాటవాలను సద్వినియోగం చేసుకోవాలి. ఇందుకు మన విద్యా వ్యవస్థలో ప్రయోజనకరమైన మార్పులను తక్షణమే ప్రవేశ పెట్టాలి. లేనిపక్షంలో మన అమూల్యమైన యువశక్తి వ్యర్థమైపోతుంది. దేశ ఆర్థిక వ్యవస్థను వినూత్నరీతిలో ముందుకు తీసుకువెళ్లే అవకాశాలను యువజనులకు సమృద్ధిగా కల్పించాలి. లేనిపక్షంలో ప్రస్తుత జనాభా లబ్ధికి సమీప భవిష్యత్తులోనే మనం వృద్ధ జనాభాకు మెరుగైన జీవనప్రమాణాలు కల్పించడం మొదలైన వాటి విషయంలో భారీ మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. ఉత్కృష్ట ప్రమాణాలతో కూడిన విద్య కనీసం మూడు అంశాలకు ప్రాధాన్యమివ్వాలి. యువ భారతీయులు సొంతంగా, సాహసోపేతంగా ఆలోచించగలిగేలా చేయాలిబీ సమస్యల పట్ల సమగ్ర విశ్లేషణాత్మక దృక్పథాన్ని అనుసరించేలా శిక్షణ ఇవ్వాలిబీ స్థానిక, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు సమకూర్చే మేధో సామర్థ్యాలను వారిలో అభివృద్ధిపరచాలి. మరీ ముఖ్యంగా బాధ్యతాయుత, సుస్థిరమైన రీతిలో వ్యవహరించేలా వారిని తీర్చిదిద్దాలి. అధునాతన సాంకేతికతలను సమర్థంగా ఉపయోగించుకునేందుకు కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవడం ఉపయుక్తంగా ఉంటుంది. కార్మిక శ్రేణులే కాకుండా శిక్షణలో ఉన్న యువజనులు సైతం ఈ వాస్తవాన్ని విస్మరించకూడదు. కొత్త కౌశలాలను సముపార్జించుకోని పక్షంలో వ్యవస్థలో అనావశ్యకమైపోతారు. కనుక అభ్యాసప్రక్రియ నిరంతరం కొత్త రీతుల్లో సాగేలా ఉం డాలి. నేర్చుకున్నది మరచిపోకుండా ఉండాలి. విద్యాభ్యాసానికి ఇప్పుడు వయస్సు ఒక అర్హత కానేకాదు. అనేకమైన ప్రభుత్వ, ప్రైవేట్, ఆన్‌లైన్ అభ్యాస వేదికలు అన్ని వయసుల వారికి విజ్ఞానాన్ని సమకూరుస్తున్నాయి. నవీన నైపుణ్యాలను నేర్పుతున్నాయి. విద్యార్థి కేంద్రిత అభ్యసన పద్ధతులు చాలాఅవసరం. మెరుగైన అభ్యసన వాతావరణానికి ఉపాధ్యాయ కేంద్రిత అభ్యసన ప్రక్రియలను నవీకరిం చాలి. కొత్త సాంకేతికతలకు అనుగుణం గా వాటిలో మార్పులు రావాలి. (ఐఐటిలు, ఐఐఎమ్‌లు, ఎన్ఐటిలు, బిట్స్ పిలాని, కొన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో అనుసరిస్తున్న పద్ధతు లను ఆచరించాలి.) నిజానికి ఇటువంటి వినూత్న మార్పునే జాతీయ విద్యా విధానం–2020 ఆకాంక్షించింది, నిర్దేశించింది. బట్టీ చదువుల స్థానంలో అనుభవాత్మక అభ్యాసం చోటుచేసుకోవాలి. అభ్యాసకులకు వివిధ ప్రత్యామ్నాయాలను కల్పించాలి. ఉన్నత విద్యారంగంలో పరిశోధన, అభివృద్ధి ఆధారిత కార్యకలాపాలకు అగ్ర ప్రాధాన్య మివ్వాలి.

## నాంపల్లి కోర్టులో నాగార్జున వాంఙ్మూలం

మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్టాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## టీటీడీ కళ్యాణ మండపాలపై చంద్రబాబుకు ఎంపీ కలిశెట్టి వినతులు

వసతి సౌకర్యాలు కల్పించండి. జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించి టోల్ గేట్‌ల వద్ద ఫ్రీ పాస్‌లను అందించండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వినతి చేశారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎంపీ ఈ మేరకు వినతి పత్రాలను సమర్పించారు. ఇతరుల చేతుల్లో ఉన్న కళ్యాణ మండపాలను వెంటనే టీటీడీ స్వాధీనం చేసుకుని వాటిలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఢిల్లీ , చెన్నై, హైదారాబాద్, బెంగళూరు, విశాఖపట్నం లాంటి నగరాలలో, దేశవ్యాప్తంగా టీటీడీ ఆధీనంలో వున్న దేవాలయాలకు పాలకమండళ్ళు ఏర్పాటు చేయాలని వినతి చేశారు. భవిష్యత్తులో అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు ఎంపీలకు కూడా వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు రైల్వే పాసుల పునరుద్ధరణ, టోల్ గేట్‌ల వద్ద జర్నలిస్టులకు ఫ్రీపాస్ కల్పించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరుద్యోగులు కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటుబాయె..? దసరా దగ్గరికి వచ్చింది..సరుకులు కొనడానికి చేతిలో నయాపైసా లేదు..! నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో డితే బతుకు బండి నడిచేదెట్లా..? 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయినయ్..? చిరుద్యోగులు.. చిన్నజీతాల కార్మికుల అవస్థలను పట్టించుకోండి. వెంటనే వేతనాలు చెల్లించండి అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.

## హర్యానాలో బీజేపీ 'హ్యాట్రిక్'

మొదటిసారి. గత హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 41 (ఉదయంపూర్ ఉప ఎన్నికతో కలిపి) సీట్ల కంటే ఈసారి ఎక్కువ సీట్లు సాధించడం ద్వారా బీజేపీ సరికొత్త రికార్డును సైతం సాధించింది. పదేళ్ల తర్వాత హర్యానాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందంటూ మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యారు. అధికారంపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ 37 సీట్లతో మ్యాజిక్ మార్క్‌కు దూరంగా ఉండిపోయింది. ఐఎన్ఎల్‌డీ 2 సీట్లకే పరిమితం కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతా కూడా తెరవకుండా చప్పగా చల్లారిపోయింది. ఇతరులు 3 సీట్లు దక్కించుకున్నారు.

బీజేపీ శ్రేణుల్లో సంబరాలు

హిందీ హార్ట్‌ల్యాండ్‌గా చెప్పుకునే హర్యానాలో గెలుపు బీజేపీలో సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందనే చెప్పాలి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి బలం పెరగడం, త్వరలో జారా?ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండటం కూడా హర్యానాలో గెలుపు బీజేపీకి అనివార్యమైంది. ఈ నేపథ్యంలో హర్యానాను నిలబెట్టుకోవడం ద్వారా బీజేపీ మరోసారి సత్తా చాటుకుంది. మరోవైపు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈసారి పార్టీ బలం పెరిగింది. గతంలో 25 సీట్లు సాధించగా అది ఈసారి 29 సీట్లకు పెరిగింది.

## " గుడ్లూరు ప్రజా వైద్యశాలలో ఆశా కార్యకర్తల సమావేశం"




గుడ్లూరు అక్టోబర్–08 : గుడ్లూరు మండలంలో అమలు జరుగుచున్న అన్ని ఆరోగ్య కార్యక్రమంలను వైద్యాధికారులు మారుతిరావు సమీక్షించడం జరిగినది. సురక్షితమైన త్రాగు నీరు, శానిటేషన్ గురించి చర్యలు, పంచాయతీ వారితో కలిసి తీసుకోవాలని, గ్రామాల్లో ఎక్కడ జ్వరాలు ఉన్ననూ వైద్యాధికారికి తెలియజేయాలని, అందువలన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి వీలు ఉంటుంది అని, గ్రామాల్లోనీ ప్రతీ గృహమును సందర్శించి వారి ఆరోగ్య సమస్యలు గురించి నిత్యం తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని, అన్ని ఆరోగ్య విషయాలు గురించి అవగాహన కల్పించాలని డాక్టర్ పి.మారుతీరావు కోరారు.గ్రామాల్లో ప్రజలు త్రాగు నీరు కాచి చల్లార్చిన తర్వాత త్రాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్. ఓ. భాస్కరరావు, ఆశా కార్యకర్తలు, ఎ.ఎన్. ఎమ్ లు, ఎం. ఎల్.హెచ్. పి.లు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్ లు పాల్గొనడం జరిగినది.

## క్రోసూరులో యువకుడు హల్‌చల్

ఆస్పత్రి సిబ్బందికి అతని ప్రవర్తన వింతగా అనిపించింది. దీంతో అగంతకుడిని ఫాలో అయ్యారు. అతని నడక, వేషధారణ తేడాగా అనిపించడంతో పలకరించే ప్రయత్నం చేశారు. ఎవరు మీరు, మీటింగ్ హాల్‌లోకి ఎందుకు వెళ్తున్నారంటూ ప్రశ్నించారు. సమాధానం చెప్పకుండా అక్కడ్నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. ఆస్పత్రి సిబ్బంది, రోగుల బంధువులు అతణ్ని నిలువరించారు. అతను మాట్లాడకపోవడంతో కొందరు మహిళల చేత ముఖానికి ఉన్న వస్త్రాన్ని తొలగించారు. దీంతో అతను మగాడిగా తెలిపోయింది. వెంటనే అతని పారిపోకుండా పలువురు యువకులు గట్టిగా పట్టుకున్నారు. అనంతరం అందరూ కలిసి అతణ్ని ఆస్పత్రిలోని ఓ గదిలో పెట్టి గడియ పెట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు నిందితుణ్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అగంతకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు ఎవరు, ఎందుకు బురఖా ధరించి ఆస్పత్రిలోకి వెళ్లాడు, ఎవరిపైనైనా దాడి చేసేందుకు కుట్ర పన్నాడా లేక మరేదైనా విషయం ఉందా అంటూ పలు కోణాల్లో విచారణ చేస్తున్నారు.

## అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్టాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇప్పటికే ఢిల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్టాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కొంటోంది.

## ఫలితాల ప్రకటనలో ఇసి తీరు అనుమానం

గానే వస్తుందని, ప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. కాగా, జైరామ్ రమేష్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మీ ఆరోపణలు పూర్తిగా ఊహాజనితమని, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొంది. నిరాధార ఆరోపణలతో తప్పుదారి పట్టించవద్దని సమాధానమిచ్చింది.

## మూసీ సుందరీకరణపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

భట్టి విక్రమార్క ప్రకటించిన జాబితా ప్రకారం అక్రమ నిర్మాణాలు కూల్చే దమ్ముందా..? కూల్చివేతలతో ఇప్పటికే రూ. వెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం కలిగింది. రూ. వందల కోట్లు కొల్లగొట్టి కడుపులు నింపుకోవాలనేది ఆలోచన. హుస్సేన్ సాగర్, మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా..? అని జగదీశ్ రెడ్డి కడిగిపారేశారు. మేము కట్టిన ప్రాజెక్టులతో నీళ్లివ్వడం చేత కావట్లే.. కరెంట్ ఇవ్వడం చేత కావట్లే, మంచి నీళ్లు ఇవ్వడం చేత కావట్లే. కానీ లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తాడంట అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళన కోసం నివాసిత ప్రజలను నిర్వాసితులుగా మార్చడం సరికాదని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ కట్టడాలను మేం చూపిస్తాం కూల్చుతారా..? మూసీపై చర్చకు సిద్ధమా.. అని భట్టి విక్రమార్కకు జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అదదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# నూతన వస్త్రాలు పంపిణీ

తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: మండలం లోని తమ్మడపల్లి ఐ గ్రామంలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాదేపాక సుధాకర్ బాబు గ్రామ పంచాయితీ సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

## -యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
## - వెల్టూర్ కాంగ్రెస్ నాయకులు వడ్డే శేఖర్



**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆడుతున్న క్రీడాకారులకు వెల్టూర్ కాంగ్రెస్ నాయకులు వడ్డే శేఖర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డే శేఖర్ మాట్లాడుతూ... యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతిభవంతులైన క్రీడాకారులకు చేయూతనివ్వకపోవడంతో వారు వెనుకబడి పోతున్నారని అన్నారు. అందుకని క్రీడాకారులను అన్ని విధాల ఆదుకుంటే అత్యున్నత స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని వడ్డే శేఖర్ తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి మెలగాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వడ్డే శేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో, దిండు ఉదయ్ సాగర్, రాజశేఖర్, ధర్మేందర్, శ్రీరామ్, నరేష్, పవన్, ప్రేమ్, బాబు,గణేష్,వెంకటేష్,రాజు,రమేష్,యాదయ్య, అన్నెల నరేష్, ఢిల్లీ, బుజ్జి, నాని, ఎండి సాదిక్, మైమూద్,రమేష్ గౌడ్, హేమంత్, శివ బేకరీ, రాహుల్, వినోద్, సురేస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి మంత్రి పొంగులేటి అభినందన



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన చిట్యాల లక్ష్మి అనే యువతికి ఆదిలాబాద్ జిల్లాలోని రిమ్స్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థినిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన తను చదువు పై మక్కువతో బాగా చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో లక్ష్మి ఇంకా అనేక ఉన్నత శిఖరాలను అధిగమించాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు:** హసన్ పర్తి మండల కేంద్రం లోని పెద్ద చెరువులో మంగళవారం రోజున తొలివిడతగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 40వేల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పండుగలా జరుపుతున్నదని అన్నారు.ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నాదని దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని తెలియజేశారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మర్కెట్ కమిటి వైస్ చైర్మన్ తిరుపతి,డివిజన్ అధ్యక్షుడు కిరణ్,గొర్రె కిరణ్ కుమార్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పృథ్వి రాజ్,జిల్లా ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్ దీప్,డిఫ్ఓ నాగమణి,ఏఒ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి 20 తులాల వెండి అందజేత

## - దాతలు రంగపురం యశోదమ్మ, చిన్నారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెలటూరు ఆంజనేయస్వామి దేవాలయానికి 20 తులాల వెండి ఆభరణాలను రంగపురం యశోదమ్మ, చిన్నారెడ్డి దేవాలయ పూజారికి అందించారు. మంగళవారం వెల్టూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి తల్లిదండ్రులు యశోదమ్మ, చిన్నారెడ్డి ఆంజనేయస్వామి దేవాలయానికి తమ వంతుగా 20 తులాల వెండిని విరాళంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం కమిటీ మెంబర్ జి.బాల్ రెడ్డి స్వామి, పూజారి శ్రీనివాసులు, సుంకరి యాదయ్య, రఘువరన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పారదర్శకంగా లబ్ది చేకూరుస్తున్నాం

## - రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు. అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం

## - మరోమారు మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి
## - కరుణగిరిలో రోడ్డు ప్రమాదం
## - కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** అరె బాబు ఏమైంది... దెబ్బలు బాగా తగిలినట్టు ఉన్నాయి... ఏం కాదులే నేనున్నా(రోదిస్తున్న క్షతగాత్రునితో)... ముందు అతన్ని కారు ఎక్కించండి.... ఎవరమ్మా అక్కడ (పోలీసు సిబ్బందిని) త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి.... ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ ఎస్కార్ట్ ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.... తిరుమలాయపాలెం మండల పర్యటనను ముగించుకుని మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి రామర్శించారు. వెంటనే రక్తపుమరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సీఐ సాంబశివరావును ఆదేశించడమే కాకుండా తన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహనాన్ని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సీఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న తెలంగాణ ముచ్చట్లు తెలుగు దిన పత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను.
94936 69669, 9391230209

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
బుధవారం 9-10-2024
వరంగల్


# కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

## -రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
## - జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,జల్లేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పెన్షన్, రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట నూతన భవనాలు మంజూరు చేస్తామని, పురోగతిలో ఉన్న భవనాలను మంత్రి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న రోడ్డు, డ్రెయిన్ ఇబ్బందులను క్రమ పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని అన్నారు. పంచాయతీకి సొంత భవనం చాలా ఉపయోగపడు తుందని, గ్రామంలో చిన్న, చిన్న సమావేశాల నిర్వహణకు మంచి వేదిక అవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో ఒక రూమ్ ను స్థానిక యువత కోసం రీడింగ్ రూమ్ గా ఏర్పాటు చేసుకోవాలని, దీనికి అవసరమైన పుస్తకాలు, ఇతర సహకారం జిల్లా యంత్రాంగం అందజేస్తుందని అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 35 లక్షల 4 వేల 60 రూపాయలను అందజేశారు. అదే విధంగా తిరుమలాయపాలెం మండలానికి చెందిన 48 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 28 వేల రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రిగారికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తండ్రి గారు ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నివాసంలో మంత్రి గారిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రిగారైన పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట సాయి చరణ్ రెడ్డి, తిరుపతి,అశోక్ సుజీవన్ లు పాల్గొన్నారు.

# సేవా భావం అలవర్చుకోవాలి : కొండా శ్రీధర్

**నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు :** కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్నాయుడు ప్రతి నెల రోగులకు అందిస్తున్న మందులను, నిత్యాసర సరుకుల పంపిణీ యధావిధిగా సాగుతుంది. దీనిలో భాగంగా స్థానిక ఏడవ వార్డులో ఫౌండేషన్ కార్యదర్శి కొండ శ్రీధర్ చేతులమీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండా శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి కొవ్వలి నాయుడు ఆయన సంపాదనలో ఎక్కువ మొత్తాన్ని ఆపదలో ఉన్న పేదలకు, ఆయనను ఆశ్రయించిన అనాథలకు వినియోగిస్తూ ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో కూడా కొవ్వలి నాయుడు మరింత సేవలు అందిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫాలోవర్స్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు :** పురపాలక సంఘం పరిధిలో ఉన్న పలు ప్రధాన వీధులలో ఉన్న పలు డ్రైన్లను మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మురుకునీరు నిర్మూలనకు ప్రణాళికా బద్ధంగా నిర్మూలన చర్యలు చేపట్టమన్నారు. దీనిలో భాగంగా డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, దోమల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ కవర్లు, చెత్త చెదారం, ఇతర వ్యర్థాలను డ్రైన్లలో వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రైన్లలో సిబ్బంది చేత ఫాగింగ్ స్ప్రే చేయించారు. పదవ వార్డ్ కౌన్సిలర్ చిట్టూరు వెంకట పద్మ, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## - కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఏడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. అదే విధంగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇందులో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన తాడేపల్లిగూడెం ఆర్డీవో యమ్మనూరి భవాని శంకరి



**భీమవరం, తెలంగాణ ముచ్చట్లు :** తాడేపల్లిగూడెం ఆర్డీవోగా సోమవారం బాధ్యతలు చేపట్టిన యమ్మనూరి భవాని శంకరి. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీరికి అభినందనలు తెలిపారు. డివిజన్ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో గా యమ్మనూరి భవాని శంకరి సోమవారం రాత్రి పొద్దు పోయాక బాధ్యతలను స్వీకరించారు. వీరు అనంతపురం జిల్లా కదిరి ప్రాంతానికి చెందిన వారు. ఇంజనీరింగ్ లో ఇ.సి.ఇ పట్టభద్రులు. వీరి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు. వీరు 2022 బ్యాచ్ గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఎంపికయి శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదట పోస్టింగు ఏలూరు జిల్లా నూజివీడు ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బదిలీలలో వీరిని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఆర్డీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం, సోమవారం ఆర్డీవోగా బాధ్యతలను చేపట్టడం జరిగింది.

# సర్వకళా పారంగతులు శశికళరధకులు భీమవరం వాసి అడవి బాపిరాజు



**భీమవరం, తెలంగాణ ముచ్చట్లు :** బాపిరాజు వ్యక్తి కాదు మహాశక్తి అని, ఆయన రచనలు గోనగన్నా రెడ్డి, హిమబిందు, నారాయణ ప్రపంచపు అంచులలో పాఠకుల హృదయాల్లో నిలిచిపోయారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. సర్వకళా పారంగతులు శశికళరధకులు భీమవరం వాసి అడవి బాపిరాజు జయంతి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద నిర్వహించారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎంవి రమణ, సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, కొనాల శేఖర్, రచయిత కలిగొట్ల గోపాల శర్మ, కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్ మాట్లాడుతూ బాపిరాజు చిన్నతనం నుంచే సాహిత్యంపై ఆసక్తి చూపేవారని, తెలుగు దేశమంతటా విస్తృతంగా ప్రచారంలోనున్న "బావా బావా పన్నీరు" పాట ఈయన వ్రాసిందేనని, సన్నిహితులు, సమకాలీన సాహితీవేత్తలు ఈయన్ని ముద్దుగా "బాపి బావ" అని పిలిచేవారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తిక్కన, సముద్ర గుప్తుడు లాంటి చిత్రాలు గీశారని, భీమవరంలో న్యాయవాద వృత్తి చేస్తూ నారాయణరావు అనే సాంఘిక నవల రాశారని, 1939 లో సినీ రంగప్రవేశం చేసి అనసూయ, ధ్రువ విజయం, మీరాబాయి లాంటి సినిమాలకు కళాదర్శకత్వం చేశారని అన్నారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, నందమూరి రాజేష్, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273





# అంబర్పేట్ డివిజన్ లో బీజేపీ సభ్యత్వకార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి కృష్ణయదవ్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : అంబర్పేట్ డివిజన్లో ఓబీసీ నుంచి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా విస్తరించి ప్రజలందరూ మేమున్నానంటూ ప్రతి ఒక్కరు సముచ్చితంగా సభ్యత్వం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కృష్ణ యాదవ్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్ సెంట్రల్ జిల్లా సెక్రటరీ రమేష్ ఏడిలి అజయ్ డివిజన్ ప్రెసిడెంట్ నాగభూషణం చారి వెంకటేష్ గౌడ్ యశ్వంత్ రాజు నేత బిక్షపతి కృష్ణ మైలారం రాజు భాస్కర్ గౌడ్ తిరుపతి గుప్తా దయాకర్ యాదవ్ యాదగిరి సరోజమ్మ ఎస్ ఎస్ రెడ్డి జగన్ యాదవ్ కే గోపాల్ అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ

## - దాతలు : మధు కవిత-మహేష్ దంపతులు




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(వేములవాడ) తెలంగాణ ముచ్చట్లు : అక్టోబర్ 08 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు కవిత-మహేష్ దంపతులు మంగళవారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిత్యాన్నదానం అనంతరం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు,రాజన్న భీమేశ్వర ఆలయాల ముందు ఉన్న నిరుపేద మహిళలకు చీరెలను అందించి, ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## - విద్యుత్ వినియోగదారులు సహకరించాలి
## - కరీంనగర్ రూరల్ ఏ.డి.ఈ. : కొలుపుల రాజు



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (కరీంనగర్) అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు : టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కరీంనగర్ రూరల్ పరిధిలోని నగునూరు,ఆర్నకొండ,దుర్శేడ్,కాట్నపల్లి సబ్ స్టేషన్లకు నేడు బుధవారం మధ్యాహ్నం గం. 12 -సాయంత్రం గం.4 వరకు 3-ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కరీంనగర్ రూరల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కొలుపుల రాజు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు కోరా జాన్సన్ స్కూల్ విద్యార్థులు

## - విద్యార్థులను అభినందించిన "కోరా జాన్సన్ స్కూల్"యాజమాన్యం

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(కరీంనగర్) అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి సినియర్స్ బాలుర, బాలికల సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించగా జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో తగిన ప్రతిభ కనబరిచిన నగరంలోని కోరా జాన్సన్ హై స్కూలుకు చెందిన విద్యార్థినిలు యోగేశ్వరి, సాయిశరణ్య లు రంగారెడ్డి లో జరిగే సీనియర్స్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఈనెల 9,10 తేదీల్లో రంగారెడ్డి లో జరిగే సీనియర్స్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వెళుతున్న కోరా జాన్సన్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు యోగేశ్వరి,సాయి శరణ్య, లను ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగల సంతోష్ రెడ్డి లు అభినందించి, ఆశీస్సులందించారు.విద్యార్థులకు క్రీడలలో ఉత్తమ శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గారాజుని కోరా పాఠశాల చైర్మన్, డైరెక్టర్లు అభినందించారు.




# ఓపెన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు

## - అపరాధ రుసుంతో ఈనెల 31 వరకు
## - ఎక్సెలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ : దేవానంద్

తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ విద్యను ఒకే సంవత్సరంలో పూర్తి చేసేందుకు అవకాశం కల్పిస్తూ ప్రవేశాలకు గడువును పొడగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని, చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సెలెంట్ హై స్కూల్లో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అపరాధ రుసుంతో అడ్మిషన్స్ జరుగుతున్నాయని, పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాల కోసం అదనపు రుసుముతో అడ్మిషన్లు ఈనెల 31 వరకు అవకాశం ఉందని,పూర్తి సమాచారం కోసం ఎక్సలెంట్ హై స్కూల్ 9848947288, 9652608597 నంబర్ లను సంప్రదించాలని కరెస్పాండెంట్ దేవానంద్,కో-ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ వెల్లడించారు.



# బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలు పరిశీలన

## ఎంపీడీఓ : భీమా జయశీల



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్(బోయినిపల్లి) అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు :రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంతో పాటుగా మండలంలోని తడగొండ గ్రామంలోని సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకొని బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను మంగళవారం ఎంపిడిఓ భీమా జయశీల క్షేత్రస్థాయిలో పరిశీలించి,విద్యుత్ దీపాలు ఏర్పాటు, సదరు ప్రాంతాలను ముళ్లపొదలు, చెత్తచెదారం లేకుండా గడ్డిని చదును చేయాలని సూచించారు. ఎంపిడిఓ వెంట ఎంపీఓ శ్రీధర్,మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,బోయినిపల్లి, తడగొండ గ్రామ పంచాయితీ కార్యదర్శులు,పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

# విశ్వబ్రాహ్మణ సామాజిక కమిటీ భవనాల నిర్మాణాలకు కేంద్ర మంత్రి బండి హామీ

## -విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఫోరం అధ్యక్షులు : ఉదారి నర్సింహాచారి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (కరీంనగర్/బోయినిపల్లి) అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం 13 మండలాల గౌరవ అధ్యక్షులు కేంద్ర హెూం శాఖా సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను సోమవారం 13 మండలాల విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం ఫోరం అధ్యక్షులు ఉదారి నర్సింహాచారి అధ్వర్యంలో వివిధ మండలాల బాధ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి 13 మండలాల్లో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి,సంఘ భవనాల నిర్మణానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో 13 మండలాల అధ్యక్షుల ఫోరం అధ్యక్షులు ఉదారి నర్సింహాచారి,సనుగుల రవీందర్



చారి,చెలిమెల ఆంజనేయులు చారి,నర్మాల సద్గుణ చారి,చందనం రవీందర్ చారి,తుపాకుల సత్యం చారి,సంకోజు సత్తయ్య చారి,కొలనూరి వేణుగోపాల్ చారి,చిలుముల శ్రీనివాస చారి,సనుగుల రాజు చారి, చెందనం సత్తయ్య చారి,కాశో జి గణేష్ చారి,దేశరాజు కుమారస్వామి,తదితర వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
బుధవారం 9-10-2024



# బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు


## - సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బహిరంగ లేఖ




**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 08 తెలంగాణ ముచ్చట్లు :** సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బహిరంగ లేఖ రాసారు. జర్నలిస్టుల మీద ఎందుకు ఈ వివక్ష అంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో చెప్పిందేంటి ఇప్పుడు చేస్తున్నది ఏంటీ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేయిస్తారా.. చిత్తశుద్ధి ఉంటే ఇళ్లను నిర్మించి ఇవ్వండి.. దసరాకు జర్నలిస్టుల కుటుంబాల్లో పండగ లేకుండా చేస్తారా అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన స్థలాలను తమకు స్వాధీనం చేయాలని కోరుతూ కొన్నాళ్లుగా జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదే సమయంలో తమ సమస్యను పరిష్కరించి, కేటాయించిన స్థలం తమకు స్వాధీనం అయ్యేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఇప్పటికే పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. అయితే, రేపూ.. మాపూ.. అని చెప్పారే తప్ప అధికారులు ఈ సమస్యకు పూర్తి పరిష్కారం చూపలేదు. ఈ నేపథ్యంలో సోమవారం జర్నలిస్టులు ప్రజావాణికి వెళ్లి మరోసారి కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి, తమ స్థలాలు తమకు స్వాధీనం అయ్యేలా చూడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జర్నలిస్టులకు మధ్య కొద్దిసేపు చర్చ నడిచింది. గతంలో కేటాయించిన స్థలాలు ప్రొసీజర్ ప్రకారం లేవని, కనుక రద్దు చేశామని, కొత్తగా వచ్చే నిబంధనలను పరిగణలోకి తీసుకొని ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ చెప్పిన మాటలతో కూడిన వాయిస్‌ను జర్నలిస్టులు విడుదల చేశారు. రద్దు అయినట్టు కలెక్టర్ చెప్పడంతో జర్నలిస్టులు ఒక్కసారిగా ఆవేదనకు గురయ్యారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్ముంటే నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వు

## భూక్యా తిరుపతినాయక్ కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ



**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలిచి పది నెలలుకావస్తున్నఇచ్చినహామీలుఅమలుచేయకుండాపూటకో మాట రోజుకు తూటాపేలుస్తూ అబద్ధాలకుఅంబాసిడర్గానిలుస్తున్నాడని దమ్ముంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి పని చేయాలి అది చేయకుండా బిఆర్ఎస్ చేసిననియామకాలు నువ్వు పత్రాలు ఇస్తే మీ తెలివి తక్కువ పనికి నిదర్శనమని నేడు పత్రికా ప్రకటనలో కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ తీవ్రంగా విమర్శించారు కాంగ్రెస్ పది నెలల పాలనలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు ఈవెంట్ మేనేజ్మెంట్ లాగా మేము ఇచ్చిన నోటిఫికేషన్లకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇస్తున్నారురేవంత్ రెడ్డి మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

హైదరాబాద్లో యూత్ డిక్లరేషన్ పేరుతో ప్రియాంక గాంధీతో సభ ఏర్పాటు చేశారుయూత్ డిక్లరేషన్ సభలో నిరుద్యోగ భృతిఇస్తామనిప్రియాంకగాంధీతోచెప్పించారుప్రతిసంవత్సరం ఉద్యోగాలకునోటిఫికేషన్లుఇస్తామని కాంగ్రెస్ చెప్పింది18ఏళ్ళు నిండిన ఆడపిల్లలకు ఎలెక్ట్రిక్స్కూటీలు ఇస్తామని చెప్పారుఅసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశారుగ్రూప్ 1 నియామకాలు ఏప్రిల్ 2024 లో చేస్తామని కాంగ్రెస్ చెప్పిందికాంగ్రెస్ అధికారంలోకి వచ్చినమొదటిసంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. నిరుద్యోగుల ఓట్ల కోసం జాబ్ క్యాలెండర్ అని యువతను నమ్మించి మోసం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ప్రభుత్వ రంగంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని బిఆర్ఎస్ చెప్పింది. మేము అధికారం లో ఉన్నప్పుడు లక్షా 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాము. ప్రయివేటు రంగంలో 24 లక్షలకు పైగా ఉద్యోగాలు బిఆర్ఎస్ హయాంలో వచ్చాయి. రెండు లక్షల 27 వేల ఉద్యోగాలకు బిఆర్ఎస్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చాము. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి మాటలు దయ్యాలు విని సిగ్గుపడతాయి టీచర్ ఉద్యోగాలకు మేము 6 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 5 వేల ఉద్యోగాలు యాడ్ చేసింది. ఆరు గ్యారెంటీలు, 13 హామీలను అమలు చేయడం లేదు. రెండు లక్షల రుణమాఫీ చేయకుండా తప్పించుకుని తిరుగుతున్న రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిన్ను నీ పార్టీని భూస్థాపితం చేస్తారని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆర్భాటాలకు తప్పుడు ప్రచారాలకు పోకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజల పోరాటాలకు తలవంచక తప్పదని హెచ్చరించారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడిఎస్ బియ్యం పట్టివేత

## - హుజూరాబాద్ టౌన్ సీఐ తిరుమల్ గౌడ్




**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు :** హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లిక్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పోలీసుల తనిఖీల్లో పట్టుకున్నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యం విలువ రూ.18,900 ఉంటుందని, రేషన్ బియ్యంతో పాటు వాటి తరలింపుకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి బియ్యం తరలిస్తున్న శంకరపట్నం మండలం మెట్టుపల్లికి చెందిన అంగిడి సుధాకర్, హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేటకు చెందిన రేవల్లి తిరుపతి, చేల్పూరు గ్రామానికి చెందిన మణెమ్మ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ "సింహ గర్జన"

## - ఈనెల 14న తెలంగాణ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు :** హైద్రాబాద్ లోని తార్నాక పోలీస్ నజర్ న్యూస్ ఛానల్ కేంద్ర ప్రధాన కార్యాలయం నుంచి తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా టైగర్ అలీ నవాబ్ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీన జరుగబోయే వెయ్యి మంది యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ "సింహ గర్జన"భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని,14 వ తేదీన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమన్ని యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాధ గోవింద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రంజిత్,రాము,రెంటాల కరుణ కుమార్,రాష్ట్ర కార్యదర్శి డీఎస్ యాదవ్,జూకంటి లక్ష్మి,అజం,హమీద్,కర్ర హరీష్,33 జిల్లాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొంటున్నారని టైగర్ ఆలీ నవాబ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని కొమురయ్య మరణం తీరని లోటు



**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు :** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం వారికోల్ గ్రామంలో బోయిని కొమురయ్య గారు చనిపోవడం చాలా బాధాకరం వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరిగిరని లోకానికి పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు గత 45 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి అశేష సేవలు అందించిన బోయిని కొమురయ్య మృతి తీరని లోటు అని పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఎములాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ

## - వేములవాడ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (వేములవాడ) అక్టోబర్ 08తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు భిన్నంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ లో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మను నిర్వహిస్తారు. పుట్టినింటికి,మెట్టినింటికి అనుసంధానంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి కొలువైన వేములవాడ పుణ్యక్షేత్రంలో మాత్రమే రెండు రోజుల ముందుగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు.ఈ క్రమంలోనే మంగళవారం పట్టణంలోని మహిళలందరూ చిన్నా-పెద్దా తేడా లేకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో,తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి,వాయనాలు అందిపుచ్చుకుని మూలవాగులో సద్దుల బతుకమ్మలను నిమజ్జనం చేసి, ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

# " లాభసాటి వ్యవసాయ ఉత్పత్తి కోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం."



**గుడ్లూరు అక్టోబర్08 తెలంగాణ ముచ్చట్లు :** మంగళ వారము గుడ్లూరు మండలంలోని చిమిడితి పాడు , పోట్లూరుగ్రామా ల్లోని రైతు సేవా కేంద్రాల పరిదిలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ , అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు , రైతులకు సూక్ష్మ బిందు మరియు తుంపర సేద్యం యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# డిజిఎఫ్ఎంఎస్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదటి మహిళ



డిజిఎఫ్ఎంఎస్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదటి మహిళ సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్తీ సారిన్ అక్టోబర్ 1న 46వ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (డిజిఎఫ్ఎంఎస్) డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించి తొలి మహిళా అధికారిగా నిలిచారు. ఆర్తీ సారిన్.. పూణేలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీ నుండి ఎండీ(రేడియోడయాగ్నోసిస్), టాటా మెమోరియల్ హాస్పిటల్ నుండి రేడియేషన్ ఆంకాలజీలో డిప్లొమేట్ నేషనల్ బోర్డ్‌ను కలిగి ఉన్నారు. ఆమె తన 38 సంవత్సరాల కెరీర్‌లో భారత రక్షణ దళాల మూడు శాఖల్లో సేవలందించారు.

# కరెన్సీ నోట్లతో దర్శనమిచ్చిన దుర్గామాత



కందుకూరు,తెలంగాణ ముచ్చట్లు : పట్టణంలోని కోవూరు రోడ్ లోని శ్రీ దుర్గా భవాని దేవస్థానంలో దేవీనవరాత్రులలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు మంగళవారంశ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ కమిటీ వారు లక్ష్మీదేవి అలంకరణకు రూ 20,40,000/- రూపాయల కొత్త నోట్లతో అమ్మవారి అలంకరణ వైభవంగా చేశారు. కరెన్సీ నోట్లతో శ్రీ దుర్గా మాత దర్శనము ఇవ్వడంతో భక్తులు భక్తితో పరవశించిపోయారు. ఆలయ అర్చకులు కోవూరు మాధవరావు స్వామి అమ్మవారికి అష్టోత్తరం, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వామి మాట్లాడుతూ ఆరవ రోజు లక్ష్మీదేవి రూపంలో భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని, అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు అందజేత



తెలంగాణ ముచ్చట్లు : శ్రీ కరుణ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు జి. కొండయ్య సెక్రటరీ కరుణాకర్ ప్రతి చర్చి, దేవాలయంల నిరుపేదలకు భోజన ప్యాకెట్లను అందజేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడిబియ్యం టౌన్ బాప్తి చర్చ్ చైర్మన్ వంగెవరపు జయకుమార్, జెడిబియ్యం టౌన్ బాప్తి చర్చ్ సంఘ వైస్ ట్రెజరర్ ,కొండేటి కర్ణాకర్ , సహాయ సహకారులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మేము ముందుండి మీకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పటం హర్షణయ్యదగ్గ విషయం వారికి నా హృదయపూర్వకంగా వందనాలనుతెలియజేసారు.

## రాయితీ విత్తనాలు కొరకు

# రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి.. ఏ ఓ రాము




తెలంగాణ ముచ్చట్లు : మండలంలోని పాలూరు, ఆనందపురం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో ,, పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ,అనుబంధ శాఖలన్నింటిని ఒకే చోటికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలియజేసారు. పలుకూరు, మహాదేవపురం మరియు మోపాడు (పి ఎ సి ఎస్ ),ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామాలలో ఎరువులను జిల్లా మార్క్ ఫెడ్ వారికి సంబధిత సెక్రెటరీ ఏ ఏ ఎరువులు ఎంత పరిమాణంలో కావాలో ఇండెంట్ పెట్టుకొని తద్వారా ఎరువులు తెప్పించుకోవాలని తెలియజేసారు. పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు, తద్వారా రాబోయే రోజుల్లో పంట నష్టపోయిన, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అని తెలియజేసారు మినుము, శనగ సాగు చేసే రైతులు ట్రై కోడేర్మా విరిడి తో 10 గ్రాములు ఒక కేజి విత్తనంకు,, విత్తన శుద్ధి చేసి విత్తుకొనినచో వేరు కుళ్ళు తెగులు రాకుండా కాపాడుకోవచ్చు అని,ప్రస్తుతం రైతులకు అందుబాటులో 200కేజీలు కార్యాలయంలో వుందని తెలిపారు,కందుకూరు ఉద్యానవన శాఖ అధికారి పి బ్రహ్మ సాయి మాట్లాడుతూ ఉద్యాన శాఖలో వున్న పథకాలు, 50శాతం రాయితీతో యంత్ర పరికరాలు గురించి వివరించారు. 90 శాతం రాయితీతో డ్రిప్ , 50శాతం రాయితీ తో స్ప్రింక్లర్ రైతులకు అందుబాటులో ఉన్నాయి అని, కావాలసిన రైతులు సంబధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు, మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ ఈ.చెన్నకేశవలు మాట్లాడుతూ గొర్రెలు మేకలు పోషకులకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద 1నుండి 4కోట్లు వరకు 50 శాతం రాయితీ తో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ ఖాసిం, రెండు గ్రామాల ,గ్రామ వ్యవసాయ సహాయకులు సి హెచ్ బ్రహ్మయ్య ,రెండు గ్రామాల రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మూల నక్షత్రం రోజున సరస్వతి మాతకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పణ

- ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలోనూ మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు
- అందరికీ సర్వదర్శనమే
- వీఐపి, వీవీఐపీ దర్శనాల బంద్
- సమయానుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ
- సామాన్య భక్తులకు ఇబ్బందులు ఉండవు
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



విజయవాడ:- ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున మూలా నక్షత్రం తిధి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఇంద్రకీలాద్రి దిగువున ఉన్న మోడల్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవాల నిర్వహణ ప్రత్యేక అధికారి రామచంద్రమోహన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, దుర్గగుడి ఈవో కె.ఎస్.రామారావులతో కలిసి మంత్రి మాట్లాడారు.

# మహాలక్ష్మి అలంకరణ లో దుర్గా మాత



మంత్రాలయం,తెలంగాణ ముచ్చట్లు : మంత్రా లయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి... ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొలువు తీరిన దుర్గా మాత అమ్మవారు 6వ రోజు మహా లక్ష్మీ అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.... 4 లక్షలు విలువ చేసే 10, 20, 100, 200 నోట్లతో అమ్మవారి కి అలంకరణ చేశారు..... పురోహితుడు గౌతం స్వామి ఆధ్వర్యంలో మంత్రాలయం కి చెందిన రంగనాథ్ దంపతులు అమ్మ వారి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు...... ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్ శెట్టి తో పాటు ఆర్యవైశ్య సోదరులు, మహిళలు పాల్గొన్నారు.



# రేపు మూలం నక్షత్రం ఏర్పాట్లను పరిశీలించిన శ్రీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి


విజయవాడ న్యూస్ ఇంద్రకీలాద్రి : ఈ నెల 9వ తేదీ, బుధవారం మూలా నక్షత్రం (అమ్మవారి జన్మ నక్షత్రం) రోజున సరస్వతీ దేవి అలంకృత కనక దుర్గమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇంద్రకీలాద్రిని సందర్శించనున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లతో పాటు భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి.. ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మీదేవి అలంకృత అమ్మవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.

# బాలలు ఉండవలసింది బడిలో- పనిలో కాదు




సింగరాయకొండ,తెలంగాణ ముచ్చట్లు :ఈరోజు సింగరాయకొండ మండలంలో జరిగిన స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగాక నిర్మూలించేందు సింగరాయకొండ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు సాంత్వనా సేవ సమితి ( స్వచ్ఛంద సంస్థ) ఈ ఉదయం 6 గంటల నుంచి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. పలు దుకాణాలు, ఇటుక బట్టిలు, వద్ద తనికిలు నిర్వహించారు. యజమానులకు పలు సూచనలు చేశారు. పిల్లలతో పనిచేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని శేషారెడ్డి తెలిపినారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మహిళా కానిస్టేబుళ్లు.సంస్థ డైరెక్టర్ రావినూతల జయ కుమార్, కిషోర్ పాల్గొన్నారు.

# ఎట్టికేలకు బోర్డులో పేర్లు మార్పు




కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : అధికారులు, సిబ్బంది బదిలీ అయిన తర్వాతసమాచార హక్కు చట్టంబోర్డులో కొత్తగా వచ్చిన అధికారులు ,సిబ్బంది పేర్లను సిబ్బంది మార్చాలి అనే వార్త నవభారత న్యూస్ దినపత్రికలో మంగళవారం ప్రచురితమైంది. కందుకూరు మండల తాసిల్దార్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ గా తిరుమణి శ్రీపూజ , డిటి షేక్ హుస్సేనయ్య మంగళ వారం సిబ్బంది పేర్లను మార్చారు.

# కల్లుకుంట గోవిందమ్మా పూర్తిగా క్షిణించిన ఆరోగ్యం

మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు : స్పృహ కోల్పోయిన గోవిందమ్మ. కూర్చోడానికి సహకరించని గోవిందమ్మ ఆరోగ్యం. పట్టువదలకుండా ఆకుంటిత దీక్ష కు పునుకున్న గోవిందమ్మ. స్పందించని అధికార యంత్రాంగం. గోవిందమ్మకు ఏమైనా జరగరానిది జరుగుతే మాత్రం రాష్ట్రము అగ్నిగుండమే - దళిత ప్రజా సంఘాలు హెచ్చరిక. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తక్షణమే స్పందించి ఆరోగ్య వైద్య పరీక్షలు చేయాలి. స్థానిక ఎమ్మార్వో గారు దీక్ష శిభిరం ని తక్షణమే సందర్శించాలి.

# సినిమా న్యూస్



## యంగ్ హీరో సరసన స్టార్ హీరో వారసురాలు!



బాలీవుడ్ యంగ్ హీరో విక్రాంత్ మాసే ఫుల్ స్వింగ్‌లో దూసుకు పోతున్న సంగతి తెలిసిందే. ట్వెల్త్ ఫెయిల్ తర్వాత స్టోరీల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందు కొచ్చాడు. మరికొన్ని సినిమాలు ఆన్ సెట్స్ లో ఉంగా..రెండు సినిమాలు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాయి. ఇందులో ఒకటి 'అంఖోన్ కీ గుస్తాన్ ఖియాన్' చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. దీన్ని సంతోష్ సింగ్ తెరకెక్కిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో హీరోయిన్ ని ఇంతవరకూ ఎంపిక చేయలేదు. కొంత మంది భామల్ని పరిశీలించారు గానీ ఎవర్నీ ఫైనల్ చేయలేదు. ఈ నేపథ్యంలో స్టార్ హీరో సంజయ్ కపూర్ వారసులు శనయ్య కపూర్ ని తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెతో ఇప్పటికే చర్చలు పూర్తి చేసినట్లు సమాచారం. విక్రమ్ సరసన నటించడానికి కపూర్ బ్యూటీ ఎంతో ఉత్సాహంగా ఉందని, ఈ నెలఖరు నుంచి షూటింగ్లో జాయిన్ అవుతుందని చిత్ర వర్గాలు అంటున్నాయి. దీన్ని మ్యూజికల్ లవ్ స్టోరీగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో అంధ సంగీత కళాకారుడిగా విక్రాంత్ కనిపించనున్నాడు. సినిమాలో ఎమోషన్ అత్యంత కీలకంగా ఉంటుందని తెలుస్తోంది. హీరో-హీరోయిన్ మధ్య లవ్ ట్రాక్ సన్నివేశాలు ఎంతో హృద్యంగా డిజైన్ చేసినట్లు సమాచారం. బాలీవుడ్ లో మ్యూజికల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఆషీకి ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. ఆ సినిమాలో ఎమోషన్ సక్సెస్ వైపు తీసుకెళ్లింది. ఇందులో అంతకు మించిన ఎమోషన్ బలంగా పండుతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంధుడి పాత్రలో విక్రాంత్ మాస్సే అద్భుతంగా నటిస్తున్నట్లు చెబుతున్నారు. ఇక విక్రాంత్ మాసే నటించిన %-%ది సబర్మతి రిపోర్ట్%-% రిలీజ్ కి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇందులో రాశీఖన్నా నటిస్తుంది. ఇంతవరకూ ప్రజలకు తెలియని ఎన్నో విషయాలు తమ రిపోర్ట్ లో తెలుస్తాయని రాశీఖన్నా ఎంతో ధీమా వ్యక్తం చేసింది. ఆమె వ్యాఖ్యలతో రిలీజ్ అనంతరం అభ్యంతరాలు వ్యక్తమవుతాయా? అన్న సందేహం కనిపిస్తుంది.

## కియారా తో యశ్ రొమాన్స్ పోటీ పడాల్సిందే!




యశ్ కథనాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో పాన్ ఇండియాలో 'టాక్సిక్' చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. 'కేజీఎఫ్' తర్వాత యశ్ నుంచి రిలీజ్ అవుతోన్న సినిమా కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. 'టాక్సిక్' ఎలా ఉండబోతుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమాని భారీ కాన్వాస్ పైనే తెర కెక్కిస్తున్నారు. నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ, కరీనా కపూర్ ఇలా బాలీవుడ్ స్టార్లు అంతా భాగమవుతున్నారు.ఇందులో యశ్ కిజోడీగా మాత్రం కియారా నటిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేసు కుంది. తాజాగా కొత్త షెడ్యూల్ ముంబైలో ప్రారంభించేందుకు రెడీ అవుతున్నారు. దీని కోసం ప్రత్యేకంగా ముంబైలో కొన్ని సెట్లు సిద్ధం చేస్తున్నారు. అందుకోసం కోట్ల రూపాయలు వెచ్చి స్తున్నారు. సన్నివేశాలన్నీ సెట్లలోనే షూట్ చేయాల్సి రావడంతో? ప్రత్యేకంగా వాటిని సిద్ధం చేస్తున్నారు. ఈ నెలఖరు నుంచి షూటింగ్ ప్రారంభమవుతుందని సమాచారం. ఇందులో కియారా-యశ్ లపై కొన్ని కీలక రొమాంటిక్ సన్నివేశాలుచిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్ దాదాపు 45 రోజుల పాటు ఉంటుందిట. అంటే కీలక నటీనటులపై కొన్ని యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తోంది. రొమాంటిక్ సన్నివేశాల్లో ఇంతవరకూ యశ్ నటించింది లేదు. నటించినా అవి కేవలం కన్నడ వరకే పరిమితం. 'కేజీఎఫ్' లో ఆ ఛాన్స్ రాలేదు. కానీ టాక్సిక్ లో కియారాతో రొమాన్స్ కి స్కోప్ ఎక్కువగానే ఉంది. లేడీ డైరెక్టర్ అయినా ఈ విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీని హైలైట్ చేస్తూ కొన్ని రొమాంటిక్ సీన్స్ రాసారు. వాటికి అనుగుణంగానే షూటింగ్ నిర్వహిస్తారు. సదరు దర్శకురాలు పాన్ ఇండియా మార్కెట్ కి రొమాన్స్ కూడా కీలకంగా భావించినట్లు తెలుస్తోంది. రొమాంటిక్ సన్నివేశాల్లో కియారా చెలరేగుతుంది. ఇప్పటికే ఆమె ఆ తరహా చిత్రాలు చేసింది. హీరోలతో ఇంటిమేట్ సీన్లు..లిప్ లాకులు ఆరంభంలోనే చేసింది. అలాంటి భామతో యశ్ ఇప్పుడు వాటిలో పోటీ పడాల్సిన సమయం వచ్చింది.

## గాజులు కాదు గవ్వలు.. త్రిప్తి స్టన్నింగ్ ఎలివేషన్



యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో యువ హృదయాలను దోచుకుంది త్రిప్తి దిమ్రీ. సందీప్ వంగా ఈ అమ్మడిని తెరపై చూపించిన విధానం ఒక కిక్కు. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ తో త్రిప్తీ ఫేట్ అమాంతం మారిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ కోసం కోట్లాది రూపాయల పారితోషికాన్ని ఈ బ్యూటీ అందుకుంటోంది. ఇప్పటికిప్పుడు ఆషిఖి 3 , ధడక్ 2 సహా పలు సీక్వెల్ చిత్రాల్లో నటిస్తోంది.మరోవైపు స్టార్ హీరోల సినిమాల్లోను ఐటమ్ నంబర్లకు సంతకాలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల ద్వారాను త్రిప్తి బాగానే ఆర్జిస్తోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్ కి నిరంతర ట్రీట్ ని అందిస్తోంది. త్రిప్తి తాజా ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అందమైన డిజైనర్ పరికిణీ.. దానికి కాంబినేషన్ గా క్రీమ్ కలర్ బ్లౌజ్ లో త్రిప్తి రియల్ స్టన్నర్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా త్రిప్తి జడలు హెయిర్ కట్.. దానికి కాంబినేషన్గా చేతులకు బరువైన డిజైనర్ గాజులు, కంకణాలతో తన లుక్ ని మరింతగా ఎలివేట్ చేసాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. త్రిప్తి స్టన్నింగ్ లుక్ కి యువతరం ఫిదా అయిపోతోంది. బ్యూటిఫుల్.. లవ్ లీ అంటూ హార్ట్ ఈమోజీలను అభిమానులు షేర్ చేస్తున్నారు.త్రిప్తి నటించిన పలు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది. తన సహనటుడు రాజ్‌కుమార్ రావుతో కలిసి విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియోను ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారు.

## ప్రభాస్ పెళ్లిపై మరోసారి క్లారిటీ



ప్రభాస్ అభిమానుల మైండ్ లో తిరిగే ఒకే ఒక్క చిక్కు ప్రశ్న ఏది? అంటే అది అతడి వివాహం. ప్రభాస్ పెళ్లెప్పుడు? దీనికి సమాధానం చాలా కాలంగా లేనే లేదు. డార్లింగ్ వ్యక్తిగత జీవితం దశాబ్ద కాలంగా తీవ్ర పరిశీలనలో ఉంది. పలు సందర్భాల్లో అతడి పెళ్లి గురించి బరువైన ప్రకటనలు వచ్చినా కానీ, ఏవీ నిలబడలేదు. పెదనాన్న కృష్ణంరాజు అతడి పెళ్లి చూడాలని కలలుగనేవారు. కానీ అది వీలుపడలేదు. ఆయన తొందరపడి ముందే కాలం చేసారు. కారణం ఏదైనా కానీ ప్రభాస్ పెళ్లి అనే అంకానికి దూరంగా ఉన్నాడు. అతను ఎవరిని పెళ్లి చేసుకుంటాడో అనే విషయంపై అందరూ ఆందోళన చెందుతూనే ఉన్నారు. పలు సందర్భాల్లో ప్రభాస్ వివాహం గురించి అతడి మాతృమూర్తి అయిన కృష్ణంరాజు భార్య శ్యామలా దేవి మాట్లాడారు. ఇప్పుడు మరోసారి విజయవాద దుర్గమ్మ తల్లి సాన్నిధ్యంలో ప్రభాస్ పెళ్లి గురించిన ప్రశ్నను మీడియా నుంచి ఎదుర్కొన్న శ్యామలాదేవి దానికి సమాధానమిచ్చారు. అమ్మ ఆశీస్సులు ఉన్నాయి. పెదనాన్న కృష్ణంరాజుగారి ఆశీస్సులు బాబుకు ఎప్పుడూ ఉన్నాయి. త్వరలోనే పెళ్లవుతుంది. ఆరోజు వస్తుంది.. మీరే చూస్తారు. మీడియాను ఆహ్వానిస్తాం.. అని అన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in